దివ్యాంగుడి ఇంటికెళ్లి ఓటు వేయించిన కలెక్టర్

కార్వాన్, మెహిదీపట్నం, మే 3 : పార్లమెంట్ సాధారణ ఎన్నికలు-2024లో భాగంగా తొలిసారి వృద్ధులు, దివ్యాంగుల కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఓట్ ఫ్రం హోం అవకాశాన్ని కల్పించిందని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిషెట్టి తెలిపారు. హైదరాబాద్ నియోజకవర్గ పరిధిలో 121 మంది దివ్యాంగులకు ఓట్ ఫ్రం హోంకు అర్హత ఉన్నట్లు తెలిపారు. శుక్రవారం గుడిమల్కాపూర్ డివిజన్‌లోని తాళ్లగడ్డ బస్టాప్ సమీపంలో ఎన్. భాస్కరాచారి ఇంటికి చేరుకున్న రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిషెట్టి, ఆయన ఇంట్లోనే ఓటు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 85 ఏండ్లు దాటినవృద్ధులతో పాటు 40శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న వారికి ఇంటి నుండే ఓటు వేసేలా కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందని తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ రత్న, ప్రైడ్ అవార్డులకు దరఖాస్తులు

తెలుగు యూనివర్సిటీ, మే 3 : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాలలో సేవ చేస్తున్న వారికి, ప్రతిభావంతులకు తెలంగాణ రత్న, తెలంగాణ కీర్తి, ప్రైడ్ ఆఫ్ తెలంగాణ అవార్డ్స్-2024లను ప్రదానం చేయనున్నట్లు ఆల్ దిబెస్ట్ అర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఈఎస్ఎస్ నారాయణ మాస్టారు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కవులు, రచయితులు, కళాకారులు, ఉపాధ్యాయులు, వైద్యులు, సమాజసేవకులు, క్రీడలు, ఆధ్యాత్మికం తదితర రంగాల్లో రాణిస్తున్న వారు అవార్డుల కోసం తమ సేవలు, ప్రతిభను తెలిపే వివరాలను జతచేసి మార్చి 15లోపు దరఖాస్తులను పంపించాలని సూచించారు. పూర్తి వివరాలకు 9652347207నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

అభివృద్ధే బీఆర్ఎస్‌ను గెలిపిస్తుంది..

- ఎమ్మెల్యే ముఠా గోపాల్
- ముషీరాబాద్‌లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావుకు మద్దతుగా ప్రచారం

ముషీరాబాద్, మే 3: బీఆర్ఎస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముషీరాబాద్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ.. బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి సికింద్రాబాద్ నియోజకవర్గానికి ఎంచేశారో అందరికీ తెలుసునని, ఐదేళ్లు కనిపించకుండా పోయి మళ్లీ ఎన్నికలు రాగానే బస్తీల్లో ప్రత్యక్షమవుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా పాలనను పట్టించుకోకపోవడంతో ప్రజలు కరెంటు, నీళ్లు, పింఛన్ల కోసం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధే ఈ ఎన్నికల్లో తాము గెలవడానికి దోహదపడుతుందన్నారు. బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్‌రెడ్డి, అరుణ్‌కుమార్, ముచ్చకుర్తి ప్రభాకర్, ఎయిర్‌టెల్ రాజు, దీన్‌దయాల్‌రెడ్డి, భాస్కర్ నేత, బాల్‌రాజ్‌గౌడ్, ఆర్‌శ్రీనివాస్, శోభ, ఉమారాణి పాల్గొన్నారు.

స్వామి వివేకానందనగర్ బస్తీ వాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్



ముషీరాబాద్ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ నాయకులు

బస్తీ వాసులకు అండగా ఉంటాం..

చిక్కడపల్లి : స్వామి వివేకానందనగర్ బస్తీ వాసులకు అండంగా ఉంటామని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. గాంధీనగర్ డివిజన్ స్వామి వివేకానందనగర్ బస్తీలో ఉన్న 23 ఇండ్లను మూడు నెలల క్రితం కోర్టు ఆదేశాలు ఉన్నాయని అధికారులు కూల్చివేశారు. శుక్రవారం ఎమ్మెల్యే ముఠా గోపాల్ బాధితులను కలిసి భరోసా ఇచ్చారు. ఎన్నికల తర్వాత కలెక్టర్‌తో మాట్లాడి డబుల్ బెడ్రూం ఇండ్ల మంజూరుకు కృషి చేస్తానన్నారు. కార్యకరమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎం. రాకేశ్‌కుమార్, ప్రభాకర్, శ్రీనివాస్‌గుప్తా, పున్న సత్యనారాయణ, జీవై గిరి, రాజ్‌కుమార్, గణేశ్, అశోక్ బస్తీ వాసులు ఎంబీ కృష్ణ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపు ఖాయం

సికింద్రాబాద్ పార్లమెంట్‌ను బీఆర్ఎస్ కైవసం చేసుకోవడం ఖాయమని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. బీఆర్ఎస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు మద్దతుగా శుక్రవారం సాయంత్రం గాంధీనగర్ డివిజన్ బాపునగర్ తదితర బస్తీల్లో ఎమ్మెల్యే ముఠా గోపాల్, యువజన నాయకుడు ముఠా జయసింహతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

అంబర్‌పేటలో బీఆర్ఎస్ ప్రచార హోరు

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ నేతృత్వంలో అన్ని డివిజన్లలో ఇంటింటికీ కార్యకర్తలు

బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లో పద్మారావుగౌడ్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, బీఆర్ఎస్ నాయకులు



ఆజాద్‌నగర్‌లో పద్మారావుగౌడ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్, నాయకులు

అంబర్‌పేట, మే 3 : అంబర్‌పేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ సికింద్రాబాద్ లోక్‌సభ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్ తరపున ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి టి.పద్మారావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. శుక్రవారం బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లో డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌తో పాటు కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి, మాజీ కార్పొరేటర్ కె. పద్మావతిడీపీరెడ్డి హాజరయ్యారు. రెడ్‌బిల్డింగ్ చౌరస్తా నుంచి కుమ్మరివాడి, గజానంద్‌గడ్డ, వడ్డెరబస్తీ, అంబర్‌పేట మెయిన్‌రోడ్డు వరకు ప్రచారం సాగింది. ఎమ్మెల్యేకు స్థానిక బస్తీవాసులు పెద్ద ఎత్తున హారతులు పట్టారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కార్యకర్తలంతా కలిసికట్టుగా పని చేయాలి.. : ఎమ్మెల్యే

బీఆర్ఎస్ పార్టీ గోల్నాక డివిజన్ అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ ఆధ్యక్షతన ఆ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి(బూత్ కమిటీలు) సమావేశం స్థానిక ధృవ ఎలైట్‌లో జరిగింది. దీనికి అతిథులుగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌తో పాటు ఎన్నికల ఇన్‌చార్జి దాసోజు శ్రవణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ బూత్ కమిటీసభ్యులకు ఎన్నికలపై అవగాహన కల్పించారు. వచ్చే పది రోజులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో బిల్డర్ ప్రవీణ్, భూపతి లక్ష్మణ్ పాల్గొన్నారు.

పద్మారావుగౌడ్‌కు మద్దతుగా ప్రచారం

గోల్నాక: అంబర్ పేట డివిజన్ ఆజాద్‌నగర్‌లో బీఆర్ఎస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి టి.పద్మారావుగౌడ్‌కు మద్దతుగా శుక్రవారం కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

మెహిదీపట్నంలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

మెహిదీపట్నం : తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఎన్నో సంక్షేమాలను ప్రజలకు అందించారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతున్నదని నాంపల్లి నియోజకవర్గం మెహిదీపట్నం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మెట్టు నట్‌రాజ్ అన్నారు. సికింద్రాబాద్ లోక్‌సభ అభ్యర్థి తీగుళ్ల పద్మారావును ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నట్‌రాజ్ కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, చింతల అశోక్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మెహిదీపట్నం డివిజన్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు మెట్టు నటరాజ్ తదితరులు

కేసీఆర్ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి

- బీఆర్ఎస్ సికింద్రాబాద్ ఇన్‌చార్జి డాక్టర్ దాసోజు శ్రవణ్

దాసోజు శ్రవణ్‌తో భరత్‌రాజ్ ముదిరాజ్, కాలేరు రామకృష్ణ, రాజన్, కార్యకర్తలు

కాచిగూడ, మే 3 : గత 60 ఏండ్లలో జరగని తెలంగాణ అభివృద్ధి మాజీ సీఎం కేసీఆర్ కేవలం 10 ఏండ్లలోనే చేశాడని సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి డాక్టర్ దాసోజు శ్రవణ్ అన్నారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి దాసోజు శ్రవణ్ హాజరై మాట్లాడారు. కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్ గెలుపునకు కృషిచేయాలని కోరారు. బీజేపీ, కాంగ్రెస్‌లను చిత్తుగా ఓడించి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో గోల్నాక బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు భరత్‌రాజ్ ముదిరాజ్, కాలేరు రామకృష్ణ, రాజన్, బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

పద్మారావుగౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

కవాడిగూడ, మే 3: బీఆర్ఎస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకుడు ముఠా జైసింహ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం భోలక్‌పూర్ డివిజన్‌లోని గుల్షన్‌నగర్‌లో మసీదు వద్ద బీఆర్ఎస్ భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై. శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో పద్మారావు గౌడ్‌కు మద్దతుగా ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర మైనారిటీ నాయకులు షరీఫొద్దీన్, ప్రధాన కార్యదర్శి చాంద్ పాష, డివిజన్ ఉపాధ్యక్షుడు ఎ. శంకర్‌గౌడ్, మాజీ అధ్యక్షుడు మహ్మద్‌అలీ, హాజీపాష, షఖీల్ తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లపై స్పష్టమైన హామీ ఇవ్వాలి..

అభివాదం చేస్తున్న ఆర్. కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

కాచిగూడ, మే 3: ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వాలని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం కాచిగూడలోని అభినందన్ హోటల్‌లో 13 బీసీ సంఘాలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ.. బీసీ ప్రజల్లో ఉన్న రిజర్వేషన్ల అపోహలు, బీజేపీపై ఉన్న మచ్చ తొలగిపోవాలంటే మోదీ ప్రభుత్వం చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి, నిజాయితీని నిరుపించుకోవాలని డిమాండ్ చేశారు. అందుకు పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేయాలని సూచించారు. కార్యక్రమంలో జాతీయ బీసీ యువజన సంఘం అధ్యక్షుడు గవ్వల భరత్‌కుమార్, వెంకటేశ్, నందగోపాల్, రామకృష్ణ, ఉదయ్, రాజ్‌కుమార్, పృథ్వీగౌడ్, రమాదేవి, శివ, ప్రవీణ్, జ్యోతి, జయంతిగౌడ్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

కార్యక్రమంలో పాల్గొన్న సివిల్ జడ్జి అరుణకుమారి, ఆర్టీసీ డిపో మేనేజర్ రఘు తదితరులు

కాచిగూడ, మే 3: ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని నాంపల్లి మెట్రోపాలిటన్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, సీనియర్ సివిల్ జడ్జి,సెక్రటరీ పి.అరుణకుమారి అన్నారు. ఆర్టీసీ డిపో మేనేజర్ టి.రఘు ఆధ్వర్యంలో శుక్రవారం డిపోలో చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడుతూ .. పుట్టుకకు ముందే ప్రతి వ్యక్తికి హక్కులు ఉంటావని, చట్టాలను తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం డిపోలోని కండక్టర్లు, డైవర్లకు చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ టి.రఘు పాల్గొన్నారు.

వాణిజ్యరంగంలో అపార అవకాశాలు

సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ ఇంద్రకంటి శేఖర్

చిక్కడపల్లి,మే 3 : దేశంలో వాణిజ్యరంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచుకోవాలని విద్యార్థులకు ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఇంద్రకంటి శేఖర్ అన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లిలోని బీఆర్ అంబేద్కర్ కళాశాల కామర్స్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన సదస్సుకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై ప్రసంగించారు. ఆదాయ పన్ను, ఆదాయాలను ఎలా సమకూర్చుకోవాలి అనే అంశంపై అనేక సందేహాలను నివృత్తి చేశారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎన్. రిషికాంత్, ప్రిన్సిపాల్ మట్టా శేఖర్, అన్నపూర్ణ, వైస్ ప్రిన్సిపాల్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

బాలబాలికలకు కాలిగ్రఫీలో ఉచిత శిక్షణ

కాచిగూడ,మే 3: జీవీఆర్ కరాటే అకాడమీలో విద్యార్థులకు ఈ నెల 6 నుంచి 20 వరకు 15 రోజుల పాటు కాలిగ్రఫీలో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు వరల్డ్ రికార్డ్స్ హోల్డర్, కరాటే మాస్టర్ జీఎస్ గోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. 10 నుంచి 15 ఏండ్ల లోపు బాలబాలికలకు వేమూర్తి తాండవ కృష్ణ (చైర్మన్, రెఫరీ బోర్డు, బాల్ బ్యాడ్మింటన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా)చేత శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 9494112424 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

నేడు మాసాబ్‌ట్యాంక్‌లో హైదరాబాద్ జాబ్ ఫెయిర్

అబిడ్స్, మే 3 : నిరుద్యోగ విద్యార్థులకు ఉద్యోగాలను కల్పించేందుకు శనివారం హైదరాబాద్ జాబ్ ఫెయిర్ 2024ను మాసాబ్‌ట్యాంక్‌లోని ఖాజా మాన్షన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్న డెక్కన్ బ్లాస్టర్స్ చైర్మన్ ఇంజినీర్ మన్నన్ ఖాన్ పేర్కొన్నారు. పదవ తరగతి నుంచి డిగ్రీ చదువుకున్న వారు ఈ జాబ్ ఫెయిర్‌లో పాల్గొనవచ్చని అన్నారు. వివరాలకు 8374315052 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

హతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

మెహిదీపట్నం గుడిమల్కాపూర్ పిల్లర్ నంబర్ 65 సమీపంలో రెండు రోజుల క్రితం హత్యకు గురైన సనావుల్లా అనే యువకుడి కుటుంబాన్ని నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ పరామర్శించారు. హత్యకు పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరారు. ఫోన్ కోసం ఓ యువకుడిని హత్య చేయడం దారుణం అని ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ వాపోయారు. అతడి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.

– మెహిదీపట్నం

'నయవంచన' పుస్తకావిష్కరణ

చిక్కడపల్లి, మే 3: తెలంగాణ రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో రూపొందించిన 'నయవంచన' 10 ఏండ్ల నిరంకుశపాలన, 10 దారుణ మోసాలు అనే పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమాన్ని శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎస్‌వీకే ట్రస్ట్ ప్రతినిధి వినయ్ కుమార్, తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

టోలిచౌకిలో ఒవైసీ పాదయాత్ర

కార్వాన్ నియోజకవర్గంలోని గోల్కొండ, టోలిచౌకి డివిజన్లలో ఎంఐఎం పార్టీ హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ పాదయాత్ర చేశారు. ప్రజలంతా తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్, యువ నాయకులు అబ్దుల్ సలాం ఖాలేదీ తదితరులు పాల్గొన్నారు.

– మెహిదీపట్నం

కార్వాన్ ఎమ్మెల్యే ప్రచారం

మెహిదీపట్నం : ర్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్ గోల్కొండలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీకి ఓటు వేయాలని కోరారు.

కాంగ్రెస్ ప్రచారం

కాంగ్రెస్ పార్టీ మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డి శుక్రవారం టీపీసీసీ ఓబీసీ సెల్ సీనియర్ జనరల్ సెక్రటరీ పొల్కం శ్రీనివాస్ మేరు ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆది మూలం శంకర్, పొల్కం వినయ్‌రాజ్ పాల్గొన్నారు. – అబిడ్స్

అభివృద్ధికి పాటుపడే ఏకైక పార్టీ బీఆర్ఎస్

- బీఆర్ఎస్ హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్

పూల్‌బాగ్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్

అబిడ్స్, మే 3 : అభివృద్ధికి పాటు పడే ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో ఆయన పాదయాత్ర చేసి ప్రచారాన్ని చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ.. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి చేపట్టిన ఘనత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు దక్కిందన్నారు. పది సంవత్సరాల పాటు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ముఖ్యమంత్రిగా కేసీఆర్ పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను చేపట్టడం జరిగిందని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలలో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పాతబస్తీలో మజ్లిస్, బీజేపీలు మతం పేరుతో ఓట్లు అడిగి రాజకీయ పబ్బం గడిపేందుకు కుట్రలు చేస్తున్నారని, వారు చేస్తున్న కుట్రలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. పాతబస్తీ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం పాటుపడి కోట్లాది రూపాయల నిధులను విడుదల చేయడం జరిగిందన్నారు. తాము చేపట్టిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్‌వీ మహేందర్‌కుమార్, శీలం సరస్వతి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బేలా ప్రాంతంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ గెలుపు తథ్యం..

చార్మినార్ : బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్ తరపున శుక్రవారం చార్మినార్ నియోజకవర్గంలోని మొఘల్‌పుర డివిజన్ అధ్యక్షుడు రాధాక్రిష్ణ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత అమలు పరుస్తామన్న 5 గ్యాంరెంటీలు అమలు చేయలేదని, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ప్రజలను మభ్యపెడుతూ మోసగించేందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్, విజయ్‌కుమార్, సత్యనారాయణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

రజాకార్ హైదరాబాద్ వర్సెస్ వికసిత్ హైదరాబాద్‌పై సదస్సు

సదస్సులో ప్రసంగిస్తున్న హైదరాబాద్ బీజేపీ అభ్యర్థి కొంపెల్ల మాధవీలత

అబిడ్స్, మే 3: ప్రజ్ఞా భారతి, మోదీ పరివార్ ఆధ్వర్యంలో సిద్దంబర్‌బజార్‌లోని హోటల్ రాజధానిలో రజాకార్ హైదరాబాద్ వర్సెస్ వికసిత్ హైదరాబాద్‌పై సదస్సు నిర్వహించారు. ప్రజ్ఞా భారతి చైర్మన్ డాక్టర్ టి. హనుమాన్ చౌదరి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విరించి దవాఖాన చైర్మన్, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి కొంపెల్ల మాధవీలత, రాజకీయ అనలిస్ట్, రచయిత శాంతను గుప్తా, సోషల్ యాక్టివిస్ట్ షజియా ఇల్మి, రజాకార్ సినిమా నిర్మాత గూడూరు నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవీలత మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కాపాడేందుకు ప్రతి హిందువు పాటు పడాలని కోరారు. దేశంలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నా పాతబస్తీలో మాత్రం అభివృద్ధి జాడ కనిపించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మోదీ పరివార్‌కు చెందిన సురేందర్ పోరెడ్డి, మేఘన జైన్ పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల పరిరక్షణలో ఐఎన్‌టీయూసీదే కీలక పాత్ర

రవీంద్రభారతి, మే 3 : దేశంలో కార్మికుల హక్కులను పరిరక్షించడంలో ఐఎన్‌టీయూసీదే కీలకపాత్ర పోషించిందని ఐఎన్‌టీయూసీ జాతీ య అధ్యక్షుడు అంబటి కృష్ణమూర్తి అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో 44 కార్మిక చట్టాలను తీసుకువచ్చి అమలు చేయించిందని చెప్పారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఐఎన్‌టీయూసీ 77వ వ్యవస్థాపక దినోత్సవాలు ఘనంగా జరిగా యి. ఈ ఉత్సవాలకు ఐఎన్‌టీయూసీ తెలంగాణ ప్రధాన కార్యదర్శి గూడా ఐలయ్యగౌడ్ స్వాగతం పలుకగా, గుంజ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. అంబటి కృష్ణమూర్తి అతిథిగా హాజరై మాట్లాడారు.

బాల్య వివాహాలు చేసుకోవడం నేరం

కాచిగూడ, మే 3 : బాల్య వివాహాలు చేసుకోవడం నేరమని అశ్రిత సంస్థ ప్రధాన కార్యదర్శి నాగరాజు విజ్ఞప్తి చేశారు. అశ్రిత చెల్డ్‌లైన్, కమ్యూనిటీ చైల్డ్‌కేర్ ప్రోగ్రామ్ డైరెక్టర్ వి.పర్వతాలు ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం కాచిగూడ రైల్వేస్టేషన్‌లో 'బాల్య వివాహాలు వద్దు-18 ఏండ్లకు ముద్దు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశ్రిత చెల్డ్‌లైన్ సిబ్బంది పాల్గొన్నారు.

అయోధ్యలోని బాలరాముని దర్శించుకున్న గోషామహల్ కార్పొరేటర్ లాల్‌సింగ్ నేతృత్వంలో బీజేపీ నాయకులు, లాల్‌సింగ్ కుటుంబ సభ్యులు.

– అబిడ్స్, మే 3

మజ్లిస్‌ను మట్టుబెట్టేందుకు అంతా ఏకం కావాలి

అబిడ్స్, మే 3: మతతత్వ మజ్ల